ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 26 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4
Total No. of Questions : 26 ] [ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 102-L (NS)**
**Code No. : 102-L (NS)**

**ಶಿಕ್ಷಣ**
# EDUCATION
# ಮೂಲ ಪರಿಕಲ್ಪನೆಗಳ ಪರಿಚಯ
# INTRODUCTION TO BASIC CONCEPTS

(తెలుగు భాషాంతర)
(Telugu Versions)

**(ಹೊಸ ಪಠ್ಯವಸ್ತು)**
**(New Syllabus)**

ದಿನಾಂಕ : 06. 06. 2017 ]
Date : 06. 06. 2017 ]
ಸಮಯ : ಬೆಳಿಗ್ಗೆ 10.00 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1.00 ರವರೆಗೆ ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60
Time : 10.00 A.M. to 1.00 P.M. ] [ Max. Marks : 60

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*
*Register Number of the Candidate*

**భాగము - I**

కింది ప్రతి ప్రశ్నకు నాలుగు పర్యాయ జవాబులివ్వడమెనది. ఏదేని సరెన ఒక జవాబును మాత్రం ఎన్నుకుని రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి : 10 × 1 = 10

1. బోధనాశాస్త్రం అనగా
   (A) పాఠబోధనలోగల్గియుండెడి అపారమెన పాండిత్యం
   (B) వియోజన బోధనలోని కళలు మరియు విజ్ఞానం
   (C) పిల్లల బోధనలోని కళలు మరియు విజ్ఞానం
   (D) బోధనా పద్ధతులు మరియు తంత్రాలు

2. విద్యాగమ్యాలకు సంబంధించి, జాతీయ కేంద్రీకృత సమూహపు యథాస్థితి పత్రిక ( NFGPP ) యొక్క సిఫారస్సు ఇది. పాఠశాల జీవితం
   (A) పిల్లల కుటుంబంయొక్క అనుభవాలతో పొంతనగల్గించాలి
   (B) సమాజంయొక్క అనుభవాలలో సంబంధం ఏర్పచాలి
   (C) పిల్లలు మరియు సమాజపు అనుభవాల మధ్య అడ్డంకిగా ఏర్పడాలి
   (D) ఇల్లు మరియు సమాజంలోని, పిల్లల అనుభవాల నడుమ సంబంధం ఏర్పరచాలి

3. ధనాత్మక గుర్తింపు ఈ కింది మనోసామాజిక అంశాలను కల్గివుంది

(A) స్వయం పరికల్పన (B) స్వప్రతిష్ట

(C) స్వయం-నమ్మకం (D) పైవన్నియూ

4. వ్యక్తియొక్క జీవితంలో కిందివాటిలో దీనిని వయస్కుల ఇంటిగడప అని పరిగణించబడింది

(A) పసితనము (B) బాల్యము

(C) యవ్వనము (D) ముదుసలితనం

5. 'కుశాల్' అను విద్యార్థి తరగతిలో కృత్యాలు, ప్రయోగాలు, నమూనాలు మొదలగు వాటిద్వారా మంచి ఫలితాలను సాధించాడు అలాగయితే అతడు ఈ విధమైన విద్యార్థి

(A) వీక్షణా విధానపు విద్యార్థి (B) స్పర్శా విధానపు విద్యార్థి

(C) వినికిడి విధానపు విద్యార్థి (D) వాచన మరియు రచనా విధానపు విద్యార్థి

6. పాఠశాలలో వైవిధ్యం మరియు సమన్వయ విద్యకు సంబంధించి NCF 2005 కు అనుగుణంగా పఠ్యక్రమము అభివృద్ధి మరియు సంస్కరణలు

(A) అతి ప్రతిభాన్విత పిల్లలకు ప్రత్యేక విద్యను కల్పించాలి

(B) గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను కల్పించాలి

(C) విద్యార్థులందరికి అర్థవంతమైన అనుభవాలను అందుబాటులోకి తెచ్చి, పాఠ్యపుస్తక సంస్కృతి నుండి దూరంగా జరిగే ప్రయత్నం చెయ్యాలి

(D) అభ్యసనలో వెనుకబడ్డ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

7. ప్రాథమిక పాఠశాలల్లో 'పడే భారత్, భడే భారత్' కార్యక్రమ అనుష్ఠానయొక్క ప్రముఖ ఉద్దేశం

(A) 1 నుండి 3 వ తరగతి వరకు పిల్లలందరూ వారివారి మాతృభాషలో అనర్గళంగా చదివే నైపుణ్యం పెంచుట

(B) 1 నుండి 3 వ తరగతి విద్యార్థులందరూ వారివారి మాతృభాషలో తప్పులు లేకుండా రాసే నైపుణ్యం పెంచుట

(C) 1 నుండి 3 వ తరగతి విద్యార్థులందరికి గణితంలో సరళమైన లెక్కింపులు, ప్రాథమిక పరికల్పనలను పటిష్ఠ పరచుట

(D) పైవన్నియూ

8. 'సర్వశిక్షణ అభియాన' కార్యక్రమం అమలుపరచిన సంవత్సరం

(A) 2000 - 2001 (B) 2001 - 2002

(C) 2010 - 2011 (D) 2014 - 2015

9. RTE – 2009 కి అనుగుణంగా ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలు బడికి నమోదు చేసుకోనుటకు కేటాయించిన రిజర్వేషన్ శాతం

(A) 10% (B) 25%

(C) 30% (D) 50%

10. రాజ్యాంగపు నిబంధన 350 (A) ప్రస్తావించిన అంశం ఇది
    (A) భాషా అల్పసంఖ్యాకులకు వారి మాతృభాషలో ప్రాథమిక విద్యకు వసతులు కల్పించడం
    (B) రాష్ట్రి ఆర్థిక సాయంతో కొనసాగుతున్న ఏదేని విద్యా సంస్థలు ఏ మతబోధనలు చేయకూడదు
    (C) పిల్లలందరూ 14 సం|| వయస్సు ముగిసేంతవరకూ వారికి ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించడం
    (D) భారతదేశ సార్వభౌమత్వం, ఐక్యతం మరియు అఖండతలను సమర్థించడం మరియు కాపాడుట

## భాగము - II

కింది ఏవేని ఐదు ప్రశ్నలకు జవాబును క్లుప్తంగా అరపేజీకి మించకుండ రాయండి : 5 × 2 = 10

11. 'విద్యయొక్క సమాజశాస్త్రం విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు వారి పాత్రలను అర్థంచేసుకోడానికి శక్తినిచ్చును.' అనుటను మీయొక్క తరగతి అనుభవాలతో అన్వయించుకుని రాయండి.
12. వికసన సమీప వలయం ( ZPD ) ను ఒక ఉదాహరణతో సంక్షిప్తంగా వివరించండి.
13. అభ్యసనయొక్క ఏవేని నాలుగు గుణలక్షణాలను పట్టీచేయండి.
14. ఒక విద్యార్థి-ఉపాధ్యాయుడిగా కలుపుగోలునకుగల (సమన్వయం) అడ్డంకులనుండి బయటపడుటకు ఏవేని నాలుగు మార్గోపాయాలను తెల్పండి.
15. జిల్లా ప్రాథమిక విద్య ప్రణాళిక ( DPEP ) కార్యక్రమంలోగల ఏవేని రెండు ముఖ్యమెన ఉద్దేశాలను సంక్షిప్తంగా రాయండి.
16. ప్రాథమిక విద్యయొక్క సార్వత్రీకరణయొక్క ఏవేని రెండు ప్రముఖ లక్ష్యాలను తెల్పండి.
17. పాఠశాల విద్యా విధానంలో సాంప్రదాయ పద్ధతి మరియు సమన్వయ (చెర్చుకొను) పద్ధతుల నడుమగల నాలుగు తేడాలను తెల్పండి.
18. ఒక తరగతిలోని వివిధ అభ్యసనావేగంగల విద్యార్థులను నిభాయించుటకు మీరు సూచించు మర్గోపాయాలను తెల్పండి.

## భాగము - III

కింది వాటిలో ప్రతి ప్రశ్నకు మరొక పర్యాయ ప్రశ్న ఇవ్వబడింది. వాటిలో ఏదేని ఒకదానికి మాత్రం జవాబు రాయండి. జవాబు ఒక పేజీకి మించరాదు : 8 × 5 = 40

19. మీ బోధనా-సాధన ( Teaching practice ) ఆధారంగా, ఒక వృత్తిపర ఉపాధ్యాయుడగుటకు ఏవేని ఐదు అంశాలను సమర్థించుకోండి.

*లేదా*

'పాఠ్యక్రమం మరియు పఠనాంశంలు ఒకటి కావు అవి ఒకదానికొకటి పరిపూరకం' ఈ నిర్వచనాన్ని మీ సేవాపూర్వ అనుభవంతో మీరెలా సమర్థించగలరు ?

20. పిల్లలను సామాజీకరణం చేయుటలో కుటుంబం, సమవయస్కుల గుంపు, పాఠశాల, సంస్కృతి మరియు సమాజం వీటి పాత్రను సంక్షిప్తంగా వివరించండి.

*లేదా*

విద్యా సమాజికశాస్త్రం వ్యాప్తియొక్క ఏవేని ఐదు అంశాలను వివరించండి.

21. "ప్రస్తుత రోజులలో పిల్లల్ని సామాజీకరణం చేయుటలో సమూహ మాధ్యమాలు అత్యంత పరిణామకారియైనవి." ఈ నిర్వచనాన్ని విశ్లేషించండి.

*లేదా*

'అభ్యసన ప్రాథమికంగా సామాజిక ప్రక్రియ' దీనిని వివరించండి.

22. ఒకే అవధిలో ఒక్క అధ్యాపకుడే ఒకటికంటె ఎక్కువ తరగతులను అత్యంత పరిణామకారిగా నిభాయించగలడు. ఈ సందర్భంలో అతడు ఉపయోగించదగు ఏవేని ఐదు తంత్రాలను. అభ్యసనా ప్రక్రియతో మూల్యాంకనంచేయండి.

*లేదా*

బహువర్గ బోధనలో అభ్యసనను అనుకూలింపచేయుటకు 'ఉపాధ్యాయ-కేంద్రిత బోధనకంటె సహపాఠి-బోధన మరింత ప్రాముఖ్యత కల్గివుంది.' వివరించండి.

23. బాల్యావస్థ చివరి దశలో కనబడు సహజ గుణలక్షణాలను సంక్షిప్తంగా వివరించండి.

*లేదా*

నిర్మాణాత్మక బోధనాభ్యసన ప్రక్రియయొక్క 5E లను ఒక ఉదాహరణతో సంక్షిప్తంగా వివరించండి.

24. జాన్సన్‌గారి ప్రకారం నిర్మాణాత్మకవాదాన్ని మీ తరగతి సన్నివేశంలో బోధనాభ్యసన పరిసరానికి ఎలా అలవరచుకోగలలో సమర్థించుకోండి.

*లేదా*

శిశువుయొక్క సర్వతోముఖాభివృద్ధియే విద్యయొక్క ప్రధాన లక్ష్యం. పాఠశాల ఉపాధ్యాయుడిగా క్రీడలను ఆచరణకుతెచ్చి, పరిణామకారిగా చేయుటకు అనుసరింపదగు అంశాలను వివరించండి.

25. మీ బోధనా అనుభవంలో మీ తరగతిలోని అతి ప్రతిభావాతులైన పిల్లల్ని గుర్తించడానికి మీరు ఎంపికచేసుకునే ఏవేని ఐదు సూచకాలను ( Indicators ) విశ్లేషించండి.

*లేదా*

షెడ్యూల్డ్‌కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల పిల్లల కలుపుగోలుతనంలోని సమస్యల గురించి జాతీయ ఫోకస్ పొజిషన్ పేపర్ ఉపాధ్యాయులకు చేసిన సిఫారస్సులను మీ తర్ఫీదు అనుభవంతో విశ్లేషించి రాయండి.

26. శ్రీలక్ష్మి ఒక అతి ప్రతిభావంతురాలైన విద్యార్థిని. తరగతిలోని సాధారణ అభ్యసనా ప్రక్రియలు ఆమెకు నీరసంగావున్నాయి. ఆమె అభ్యసనా వేగం పెంచుటకు, ఏవేని ఐదు కృత్యాల ద్వారా ఆమెకు కలుపుగోలు మరియు శిశు-స్నేహి విద్యా పరిసరాన్ని సృష్టించండి.

*లేదా*

వైవిధ్యతను ఒక తరగతియొక్క సమస్యగా పరిగణించకుండ, ఒక సంపన్మూలంగా పరిగణించాలి. ఈ దిశలో మీ తరగతిని ఒక వైవిధ్యమయ సంపన్మూలంగా ఎలా సృష్టించగలరు ?